జాతీయ తెలుగు దినపత్రిక

# తెహెలాకా

ప్రతి వార్త సంచలనం




హైదరాబాద్, విజయవాడ సోమవారం 20-04-2026 పేజీలు : 6




2లో

మక్తల్ -నారాయణపేట -
కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని
యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం



2లో

## పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి: కేటీఆర్



2లో

## ఒప్పందానికి ఒప్పుకోకపోతే విధ్వంసమే.. ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక!

# విద్యాసంస్థల్లో డ్రగ్స్ నియంత్రణ..

# గవర్నర్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రధాన చర్చ
- డ్రగ్స్ కట్టడికి పలు సూచనలు చేసిన గవర్నర్
- గవర్నర్ సూచనలను పరిగణనలోకి తీసుకుంటామన్న సీఎం
- సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి

**హైదరాబాద్ :** తెలంగాణలో విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల (డ్రగ్స్) నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ అంశంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో హైదరాబాద్ లోక్‌భవన్‌లో సమావేశమయ్యారు. ఈ భేటీలో డ్రగ్స్ కట్టడికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా చర్చించినట్లు ముఖ్యమంత్రి స్వయంగా వెల్లడించారు. ఈ సందర్భంగా గవర్నర్ పలు కీలక సూచనలు చేశారని, వాటిని ప్రభుత్వం తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటుందని ఆయనకు హామీ ఇచ్చినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు కఠినమైన చర్యలు చేపట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు ఈ సమావేశం స్పష్టం చేస్తోంది. ఈ కీలక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. రాష్ట్రంలో యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డ్రగ్స్ నియంత్రణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి.



## టీఎంసీ మహిళలకు ద్రోహం చేసింది

### - అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా శిక్ష అనుభవిస్తుంది

- బంగాల్‌లో అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డ ప్రధాని నరేంద్ర మోదీ
- టీఎంసీ మహిళలకు ద్రోహం చేసిందని ఆరోపణలు
- అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆగ్రహాన్ని టీఎంసీ ఎదుర్కోవాల్సి వస్తుందని ఫైర్

పార్లమెంట్‌లో రాజ్యాంగ 131వ సవరణ బిల్లు- 2026 ఆమోదాన్ని అడ్డుకోవడం ద్వారా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మహిళలకు ద్రోహం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలే శిక్షిస్తారని స్పష్టం చేశారు. మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ కాంగ్రెస్‌తో కుమ్మక్కై మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదాన్ని అడ్డుకుందని మండిపడ్డారు. పార్లమెంట్‌లోనూ, రాష్ట్ర అసెంబ్లీలలోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే లక్ష్యంతో రూపొందించిన ఈ బిల్లును టీఎంసీ మహిళా సాధికారతకు వ్యతిరేకమనే కారణంతో

మిగతా 2లో



## పంటల మద్దతు ధర ప్రకటనలకే పరిమితమైన కేంద్రం

### - మంత్రి తుమ్మల

- పదేళ్లలో రైతుల నికరాదాయం రెట్టింపు చేస్తామని, నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం
- కొనే కొన్ని పంటల కొనుగోళ్లపై పరిమితులను విధించి, రైతుల సహనాన్ని పరీక్షిస్తున్న కేంద్రం

మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడానికి కేంద్రం ఈ సీజన్ లో నైనా ముందుకు రావాలని, కొనుగోలు చేస్తున్న శనగ, పొద్దుతిరుగుడు పంటలపై ఉన్న 25శాతం పరిమితిని ఎత్తివేసి, పూర్తిగా కొనుగోలు చేయాలని కేంద్రాన్ని లేఖ ద్వారా మరో మారు కోరిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. రైతుల ఆదాయాన్ని పదేళ్లలో 2024 కల్లా రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఆ హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. పంటలకు మద్దతు ధర ప్రకటించడం, ప్రతి సంవత్సరం పెంచడం వరకే కేంద్రం పరిమితమైందని, వాస్తవ

మిగతా 2లో



2లో

## డీలిమిటేషన్ లాగానే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రంపై పోరాడాలి


- దేశవ్యాప్తంగా జరిగే జనాభా లెక్కల్లో బీసీ కులగణన జరిగేలా ప్రధాని నరేంద్ర మోడీతో చర్చించాలనీ సీఎం రేవంత్ రెడ్డి నీ కోరిన జాజుల



2లో

## వనదేవతల ఆలయ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రోటోకాల్ & కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్‌గా హర్కర వేణుగోపాల్ రావు



**హైదరాబాద్ :** తెలంగాణకు ఏఐసీసీ ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రోటోకాల్ & కోఆర్డినేషన్ కమిటీని పునర్వ్యవస్థీకరించినట్లు టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు.

ఈ కమిటీకి చైర్మన్‌గా హర్కర వేణుగోపాల్ రావుని నియమించారు. వైస్ చైర్మన్‌గా కిశోర్ రెడ్డి, కన్వీనర్‌గా ఎం.ఏ. ఫహీమ్ నియమితులయ్యారు. అలాగే సభ్యులుగా ఎన్. భాను ప్రకాష్ రెడ్డి, కేవీ ప్రసాద్, సురజ్ తివారి, సుదిని మహేందర్, అల్లం రాకేష్ నియమితులయ్యారు.

- అబద్ధాల పునాదులపైనే సీఎం అయ్యారు
- అబద్ధాలతోనే మహిళలను వంచించారు
- మహిళలందరికీ ప్రతినెలా రూ.2500లు ఇస్తానని మోసం చేశారు
- తులం బంగారం, స్కూటీ పేరుతో నిలువునా ముంచారు
- మహిళా బిల్లును అడ్డుకుని దక్షిణాదికి తీరని ద్రోహం చేస్తున్నారు
- అబద్ధాలు, మోసాలనే ప్రజలు నమ్ముతారని చెప్పిన నాయకుడు రేవంత్ రెడ్డి
- నిజం చెబితే తల వెయ్యి ముక్కలవుతుందనే శాపం రేవంత్ కు ఉన్నట్లుంది
- కేసీఆర్ తరహాలోనే అబద్ధాలు, మోసాలతోనే పాలన కొనసాగిస్తున్నారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

## అభినవ గోబెల్స్ రేవంత్ రెడ్డి



2లో



3లో

## 'ఎక్స్‌ప్రెస్‌వేలు ప్రమాద కారిడార్లు కాకూడదు'- సుప్రీంకోర్టు పాన్ ఇండియా గైడ్‌లైన్స్

# టీఎంసీ మహిళలకు ద్రోహం చేసింది

అడ్డుకుందని దుయ్యబట్టారు. బంగాల్‌లోని బిష్ణుపుర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు.

"పార్లమెంట్‌లో టీఎంసీ మహిళలకు ఏ విధంగా ద్రోహం చేసిందో మనం చూశాం. మహిళా సాధికారతకు వ్యతిరేకం కాబట్టే రాజ్యాంగ 131వ సవరణ బిల్లు ఆమోదాన్ని అడ్డుకునేందుకు టీఎంసీ కాంగ్రెస్‌తో కలిసి కుట్ర పన్నింది. బీజేపీ గుర్తింపు అనేది మహిళా సాధికారతతోనూ, వారి భద్రత, రక్షణతోనూ ముడిపడి ఉంది. అందుకే దేశవ్యాప్తంగా ఉన్న మహిళలు బీజేపీపై తమ ఆశీస్సులను కురిపిస్తున్నారు. ఒక అభివృద్ధి చెందిన దేశ నిర్మాణంలో మహిళల పాత్ర విస్తృతం కావాలని, రాజకీయాల్లోకి మరింత మంది నారీమణులు రావాలని మేము కోరుకుంటున్నాం. కానీ రాష్ట్రంలోని సోదరీమణులకు, కుమార్తెలకు టీఎంసీ ఏ విధంగా ద్రోహం చేసిందో బంగాల్ ప్రజలు మరోసారి చూశారు. రాబోయే ఎన్నికల్లో మహిళా ఓటర్ల ఆగ్రహాన్ని అధికార పార్టీ ఎదుర్కోవాల్సి వస్తుంది. టీఎంసీకి మహిళా సాధికారత గానీ, నారీమణులకు రిజర్వేషన్లు గానీ వద్దు" అని మోదీ పేర్కొన్నారు.

**టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోంది : మోదీ**

మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం నిరాకరిస్తూ టీఎంసీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని మోదీ ఆరోపించారు. చొరబాటుదారులకు లబ్ధి చేకూర్చడానికి ప్రతి చట్టాన్ని, ప్రతి నియమాన్ని టీఎంసీ ఉల్లంఘిస్తోందని, కానీ మహిళా సాధికారతను మాత్రం వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. అలాగే మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించడంలో టీఎంసీ నిమ్నగ్నమైందని, అది రాజ్యాంగ స్ఫూర్తి గొంతునొక్కడమేనని విమర్శించారు.

టీఎంసీ సర్కార్ ఏకంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును అవమానించిందని దుయ్యబట్టారు. గిరిజన వర్గాల సమస్యల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అధికార టీఎంసీకి చెందిన గూండాలు, సిండికేట్‌లకు మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలకు ముందు (ఏప్రిల్ 29లోపు) పోలీసుల ఎదుట లొంగిపోవడానికి వారికి ఒక చివరి అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. మే 4 తర్వాత ఎవరినీ వదిలిపెట్టేది లేదని అన్నారు.

**'టీఎంసీ, కాంగ్రెస్ గిరిజన వ్యతిరేక పార్టీలు'**

"గిరిజన వ్యతిరేక పార్టీ టీఎంసీ. ప్రపంచమంతా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును గౌరవిస్తోంది. కానీ గిరిజన వ్యతిరేక వైఖరి కలిగిన టీఎంసీ ఆమెను అవమానిస్తోంది. బంగాల్‌కు రాష్ట్రపతి వచ్చినప్పుడు, టీఎంసీ ఆమెను ఏ విధంగా అవమానించిందో దేశమంతా చూసింది. రాష్ట్రపతికి జరిగిన ఈ అవమానాన్ని బంగాల్ సోదరీమణులు ఎప్పటికీ మర్చిపోరు.

టీఎంసీ, కాంగ్రెస్ రెండూ గిరిజన వ్యతిరేక పార్టీలే. అందుకే రాష్ట్రపతి ఎన్నికల్లో ద్రౌపదీ ముర్ముకు వ్యతిరేకంగా అభ్యర్థిని నిలబెట్టాయి. మరికొద్ది రోజుల్లో జరగబోయే బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు చరిత్రాత్మకం కానున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రజలు టీఎంసీని అంతం చేస్తారు. ఈ వాతావరణం, ఉత్సాహం, ప్రేమ నిర్మమ్ సర్కార్ (క్రూరమైన ప్రభుత్వం) పట్ల ప్రజలకు ఉన్న ఆగ్రహానికి ప్రతీక" అని మోదీ తెలిపారు.

# పంటల మద్ధతు ధర ప్రకటనలకే పరిమితమైన కేంద్రం

కొనుగోళ్ల విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని తెలిపారు. మద్ధతు ధరకు మార్కెట్ ధరకు భారీ వ్యత్యాసం ఉన్నప్పుడు కూడా పంటల కొనుగోళ్లకు రాష్ట్రాలకు మద్ధతు ఇవ్వకపోవడం ఏ రకంగా రైతులు అర్థం చేసుకోవాలి.? రైతు ఆదాయం రెట్టింపు చేస్తామన్న మాటలు ఏమయ్యాయో కేంద్రం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో పండిన పంటలను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయకుండా, కేంద్ర పరిమితులు విధించడం రైతుల పట్ల వారికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని ఆయన అన్నారు. ముఖ్యంగా అధికంగా వరి ఉత్పత్తి అయినప్పటికీ, ధాన్యం సేకరణను ప్రతి సంవత్సరం తగ్గించడం, దొడ్డు బియ్యం సేకరణ విషయంలో మాట మార్చడంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని తెలిపారు.

సోయాబీన్, చిక్కుడు, వేరుశనగ, పెసలు, పొద్దుతిరుగుడు వంటి పంటల విషయంలో మొత్తం ఉత్పత్తిలో కేవలం 25 శాతం మాత్రమే కొనుగోలు చేస్తామని కేంద్రం పరిమితులు విధించడం వల్ల, మిగిలిన పంటను మద్ధతు ధర చెల్లించి రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాల్సి వస్తోందని చెప్పారు. దీనివల్ల రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. తెలంగాణలో విస్తృతంగా పండే మొక్కజొన్న పంట విషయంలో కూడా కేంద్రం కేవలం మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటోందని విమర్శించారు. మద్ధతు ధర ప్రకటించడమే కాకుండా దానిని ప్రతి సంవత్సరం పెంచుకుంటు పోయిన కేంద్రం ఆ మద్ధతు ధర రైతులకు దక్కుతుందా లేదా అన్న విషయాన్ని పట్టించుకోవడం లేదని, వాటి కొనుగోళ్ల కోసం రాష్ట్రానికి ఏ మాత్రం చేయూత ఇవ్వడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరుతో రైతులు తమ పంటను ఎక్కడ అమ్ముకోవాలో తెలియని స్థితిలో పడుతున్నారని, బహిరంగ మార్కెట్లో మద్దతు ధర లభించక ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు.

కాని రైతుల శ్రేయస్సు దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం కేంద్రం విధించిన పరిమితులకు మించిన పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడంతో పాటు మొక్కజొన్న పంటను కూడా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని మంత్రి వివరించారు. ఇందుకోసం ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తుందని, దీనివల్ల రాష్ట్రంపై అదనపు భారం పడుతోందని పేర్కొన్నారు.

ఖరీఫ్ సీజన్‌లో మొక్కజొన్న పంట మొత్తాన్ని సేకరించిన రాష్ట్ర ప్రభుత్వం, కనీసం యాసంగి సీజన్‌లో అయినా కేంద్రం కొనుగోళ్లలో అనుమతులు ఇస్తుందని ఆశించినప్పటికీ, ఎలాంటి స్పందన రాలేదని తెలిపారు. అయినప్పటికీ ఇప్పటికే 200కి పైగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 1,20,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను ఈ రోజు వరకు మద్ధతు ధరకు రైతుల వద్ద నుండి కొనుగోలు చేసినట్లు చెప్పారు. మార్కెట్ ధర మద్దతు ధర కంటే రూ.700 తక్కువగా ఉండటంతో రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి కొనుగోళ్లు ఆరంభించినట్లు మంత్రి తెలిపారు. ధాన్యం కొనగోళ్లకు కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా తగ్గిస్తున్న లెవి అడ్డంకిగా మారుతుందని, పత్తి విషయంలో కొత్త పద్ధతి తీసుకురావాలి అని చూస్తుంది అని, వీటిని కూడా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించడాన్ని మంత్రి గుర్తుచేశారు. మొక్కజొన్న పంటను కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నాఫెడ్ ద్వారా కొనుగోలుకు అనుమతులు ఇవ్వాలని, అలాగే శనగ, పొద్దుతిరుగుడు పంట కొనుగోళ్లపై ఉన్న 25 శాతం పరిమితిని ఎత్తివేసి, పూర్తిగా కొనుగోలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికి, ఎలాంటి స్పందన లేదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పండించిన పంట మొత్తాన్ని కొనుగోలు చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి మద్ధతు అందించాలని మంత్రి తుమ్మల లేఖ ద్వారా మరోమారు కోరారు.

# అభినవ గోబెల్స్ రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** అబద్ధాలు, మోసాలనే నమ్ముకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "అభినవ గోబెల్స్" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. అబద్ధాలు, మోసాలు చేసే వారినే ప్రజలు నమ్ముతారని బహిరంగంగా ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ అబద్ధాల పునాదులపైనే ముఖ్యమంత్రి అయ్యారని విమర్శించారు. 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని, రాష్ట్రంలోని ప్రతి మహిళలకు ప్రతినెలా రూ.2500లు చెల్లిస్తామని, తులం బంగారం, స్కూటీ ఇస్తామని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక తూట్లు పొడిచారని మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం మీడియాకు ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆ ప్రకటనలోని అంశాలిలా ఉన్నాయి.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజం చెబితే తల వెయ్యి ముక్కలవుతుందనే శాపం ఉన్నట్లుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తరహాలోనే దొంగ హామీలు, పచ్చి అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతూ పాలనను కొనసాగిస్తున్నారు. నిజాయితీగా పనిచేసే నాయకులపై బురద చల్లడం ఆయనకు అలవాటుగా మారింది. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లు ఆమోదం ద్వారా చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ప్రతి రాష్ట్రానికి 50 శాతం ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెంచి దక్షిణాదికి న్యాయం చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో పార్లమెంట్ లో బిల్లును ప్రవేశపెడితే ఇండీ కూటమి నేతలు బిల్లును అడ్డుకున్నారు. ఈ విషయంలో లేనిపోని విష ప్రచారం చేసి మహిళా బిల్లును అడ్డుకోవడంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. డీలిమిటేషన్ తో దక్షిణాదికి నష్టం జరగబోతోందని తప్పుడు ప్రచారాలకు తెరదీసి ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెరగకుండా కుట్రలు చేశారు. జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నది వాస్తవం. దీనిని దృష్టిలో ఉంచుకునే మోదీ ప్రభుత్వం ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచడం ద్వారా దక్షిణాదికి మేలు చేయాలని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిర్ణయించి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెడితే, ఇండీ కూటమి పేరుతో అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. ఈ బిల్లును అడ్డుకోవడం ద్వారా రేవంత్ రెడ్డి తోపాటు తమిళనాడు సీఎం స్టాలిన్ సహా ఇండీ కూటమి నేతలు దక్షిణాదికి ఉన్న అవకాశాలకు గండికొట్టారు. దక్షిణాదికి తీరని నష్టం చేశారు. ముఖ్యంగా కుటిల రాజకీయాలతో మహిళల కలలను కల్లలు చేశారు. మహిళా బిల్లును అడ్డుకుని ఏదో సాధించామని సంబురాలు చేసుకుంటున్నారు.

తెలంగాణ మహిళలతోపాటు దేశంలోని 70 కోట్ల మహిళలెవరూ ఇండీ కూటమి చేసిన అవమానాన్ని ఎన్నటికీ మర్చిపోరు. అతి త్వరలోనే రేవంత్ రెడ్డిసహా ఇండీ కూటమి నేతలు తగిన మూల్యం చెల్లించుకోవడం ఖాయం. మహిళలంతా ఏకమై రేవంత్ రెడ్డి సర్కార్ ను గద్దె దించడం తథ్యం.

కాంగ్రెస్ చేసిన మోసాలను తెలంగాణలోని గ్రామగ్రామానికి తీసుకెళ్లేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ఆధ్వర్యంలోని పార్టీ నాయకత్వం సిద్ధమవుతోంది.

# వనదేవతల ఆలయ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి





- **మహాద్భుతంగా ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలి**
- **రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల పునర్నిర్మాణ అభివృద్ధి చివరి దశ పనులలో వేగం పెంచి, వనదేవతల ఆలయ ప్రాంగణాన్ని భక్తుల కోసం మహాద్భుతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.

ఆదివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ వనదేవతలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, అశ్వాపురం శాసనసభ్యులు జారే ఆదినారాయణలతో కలిసి దర్శించుకున్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేలు మేడారం చేరుకొని, సమ్మక్క-సారలమ్మ వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మేడారం హరిత హోటల్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, జారే ఆదినారాయణ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ముందుగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. చివరి దశలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని గూర్చి మంత్రులకు, ఎమ్మెల్యేలకు కూలంకషంగా వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో, గుత్తేదారులతో చివరి దశ అభివృద్ధి పనులపై పలు అంశాలను చర్చించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆలయ ప్రాంగణంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం మంజూరైన అన్ని ప్రధాన ఆర్చీల పనులను వేగంగా పూర్తి చేయాలని, సారలమ్మ పూజారుల కోరిక మేరకు క్యూలైన్ పక్కనే ప్రత్యేకంగా సారలమ్మ ప్రధాన ఆర్చీ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని పేర్కొన్నారు.

గుడికి సంబంధించిన రాతి నిర్మాణాలలో ఎక్కడా చిన్న ఖాళీలు కూడా లేకుండా అత్యంత పటిష్టంగా ఉండేలా చూడాలని, గద్దెల ప్రాంగణంలో ఎత్తు పల్లాలు లేకుండా ఫ్లోరింగ్ సరిచేయాలని, గద్దెల రైలింగ్, ఆలయ డ్రైనేజీలలో ఎక్కడ చుక్క నీరు నిలవకుండా చూడాలని, ఆలయ ప్రాంగణంలోని డ్రైనేజీ వ్యవస్థను ప్రధాన రహదారి డ్రైనేజీకి లింక్ చేసే పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రధాన రహదారికి ఇరువైపులా శుభ్రం చేస్తూ మొక్కలను నాటాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.

వనదేవతల ప్రాంగణంలో భక్తులకు మెరుగైన సేవలందించేందుకు, నిర్వహణ కోసం మొత్తం అవసరమైన సిబ్బంది ప్రతిపాదనలను సిద్ధం చేయాలని తెలిపారు.

అభివృద్ధి పనులలో ఫేజ్-2లో భాగంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం అవసరమైన భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి మల్లూరు దేవాలయాన్ని కూడా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులలో అత్యంత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేసి, వచ్చే భక్తులకు అన్ని సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు లోటుపాట్లు కలగకుండా ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించే విధంగా ఆలయ ప్రాంగణం ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.. మీడియాతో మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణంలో మిగిలిన చివరి దశ పనులను అత్యంత నాణ్యతా ప్రమాణాలతో పూర్తిచేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు.

స్థానిక పూజారి కుటుంబానికి చెందిన బాలుడికి దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదం చాలా బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. ఈ సంఘటనపై వెంటనే స్థానిక మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకొని బాలుడికి మెరుగైన వైద్యం అందించడం జరిగిందని, దానికి సంబంధించిన ప్రతి రూపాయి ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరించిందని స్పష్టం చేశారు.

భవిష్యత్తులో బాలుడికి, బాలుడి కుటుంబానికి అన్ని విధాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని, కాలుకు సంబంధించి మెరుగైన టెక్నాలజీ ద్వారా కృత్రిమ కాలును ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారని తెలిపారు. అనంతరం మండలం లోని నార్లపూర్ గ్రామంలో ఆవుల లక్ష్మి - రాజు దంపతులకు చెందిన ఇందిరమ్మ గృహం ను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,తో కలసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఏఎస్పీ మనన్ భట్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఏ పి ఓ వసంతరావు, ఆర్డీఓ వెంకటేష్, మేడారం సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీలిమిటేషన్ లాగానే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రంపై పోరాడాలి

డీ లిమిటేషన్ పై ఇండియా కూటమిని ఒక్కటి చేసి పార్లమెంటులో ఏ విధంగా పోరాడారో బీసీ డిమాండ్లపై కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి బీసీ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డిని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీ లోని సీఎం అధికారిక నివాసంలో సీఎంకు వినతిపత్రం అందజేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జరుగుతున్న జనాభా లెక్కలు పూర్తికాకుండానే డీలిమిటేషన్, మహిళా బిల్లును తీసుకవస్తె కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ఉన్న ఇండియా కూటమి ఒకటి చేయడంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించి 131 వ రాజ్యాంగ సవరణ పార్లమెంటులో వీగిపోయేలా చేయడం శుభ పరిణామమని, ఇదే సమయంలో, ఇదే స్ఫూర్తితో సామాజిక రిజర్వేషన్లపై విధించిన 50% పరిమితిని ఎత్తివేసేలా, తెలంగాణలో చేసిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ఆమోదించే విధంగా, దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ కుటుంబాలను లెక్కించే విధంగా కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని, అఖిలపక్షంతో ప్రధానితో భేటీ జరిపి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని జాజుల సీఎం కు విజ్ఞప్తి చేశారు.

## మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

**- రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**




మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. నారాయణపేట జిల్లా దామరగిద్ద వద్ద కానుకుర్తి రిజర్వాయర్ కు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ..పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చి గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. గత ప్రభుత్వ దౌర్భాగ్యం వల్ల పాలమూరు రైతులు ఆగమైపోయారని మండి పడ్డారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మొదటి విడతను కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. సర్ ఆర్థర్ కాటన్ మాదిరిగా చరిత్రలో నిలిచిపోయేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రైతుల బాధలు తెలిసిన వాడిగా ఈ ప్రాంత బిడ్డ అయినందుకే మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని హామీనిచ్చారు. భారతదేశ చరిత్రలో నిలిచిపోయేలా రైతుల భూములకు అధిక మొత్తంలో పరిహారం ఇచ్చిన ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ ప్రాజెక్టు పూర్తి కావాలని కోరుకోవడం అభినందనీయమన్నారు. 4,500 కోట్ల బడ్జెట్ తో ఈ ప్రాజెక్టు ను పూర్తి చేస్తున్నామన్నారు. మరో 20 నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తయితే ఇక్కడి ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుందని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన కానుకుర్తి గ్రామం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. .95 శాతం మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడాన్నీ భవిష్యత్ తరాలు ఆదర్శంగా తీసుకుంటాయని పేర్కొన్నారు. మీ నిర్ణయాన్ని రాబోయే తరాలు స్మరించుకుంటాయని కితాబునిచ్చారు. ఇక్కడి రైతులకు వందనం చేస్తున్నామని, ప్రాజెక్టు కోసం సర్వం కోల్పోయిన కుటుంబాలకు బాధ్యతతో అండగా ఉంటామని వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తానని హామీనిచ్చారు.

## పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి: కేటీఆర్

- **ఏపీ డిప్యూటీ సీఎం పవన్ త్వరగా కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్ష**
- **సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని కేటీఆర్ ట్వీట్**
- **హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆకాంక్షించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న పవన్ కల్యాణ్.. శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తుండగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రికి తరలించారు.

అక్కడ వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్.. "పవన్ కల్యాణ్ గారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆశిస్తున్నాను" అని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. యం చేసుకుని చర్యలు తీసుకోవాలని సూచించింది. మొత్తంగా, రోడ్డు భద్రతను రాజ్యాంగబద్ధమైన బాధ్యతగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దేశంలో ఎక్కడైనా రహదారులపై నిర్లక్ష్యం వల్ల ప్రాణనష్టం జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

## ఒప్పందానికి ఒప్పుకోకపోతే విధ్వంసమే..

**ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రం, వంతెనను కూల్చేస్తామన్న అమెరికా**

**సోమవారం ఇస్లామాబాద్‌లో ఇరు దేశాల మధ్య మరో విడత చర్చలు**

**హర్మూజ్ జలసంధిలో కాల్పుల విరమణను ఇరాన్ ఉల్లంఘించిందని ఆరోపణ**

**విఫలమైన గత చర్చల తర్వాత పశ్చిమాసియాలో పెరిగిన ఉద్రిక్తతలు**

**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు మరోసారి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందానికి అంగీకరించకపోతే ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను నాశనం చేస్తామని స్పష్టం చేశారు. అయితే, ఇదే సమయంలో ఇరు దేశాల మధ్య చర్చల కోసం రేపు (ఏప్రిల్ 20న) అమెరికా ప్రతినిధి బృందం పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు వెళ్లనుందని వెల్లడించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "మేం చాలా న్యాయమైన ఒప్పందాన్ని ప్రతిపాదిస్తున్నాం. దానికి వారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాం.

ఒకవేళ ఒప్పుకోకపోతే, ఇరాన్‌లోని ప్రతి విద్యుత్ కేంద్రాన్ని, ప్రతి వంతెనను అమెరికా కూల్చేస్తుంది. ఇకపై మంచిగా వ్యవహరించేది లేదు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇరాన్ హంతక యంత్రాంగాన్ని అంతం చేసే సమయం వచ్చిందని, గత 47 ఏళ్లుగా ఇతర అధ్యక్షులు చేయలేని పనిని తాను చేస్తానని అన్నారు.

గతంలో ఏప్రిల్ 11న ఇస్లామాబాద్‌లో పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చలు విఫలమయ్యాయి. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేయగా, తమపై విధించిన ఆంక్షలు ఎత్తివేసి, స్తంభింపజేసిన ఆస్తులను విడుదల చేయాలని ఇరాన్ కోరింది. ఆ చర్చలు విఫలమవ్వడంతో హర్మూజ్ జలసంధిలో అమెరికా నావికాదళ దిగ్బంధనం విధించగా, దానికి ప్రతిగా ఇరాన్ ఆ జలసంధిని మూసివేసింది.

కాగా, హర్మూజ్ జలసంధిలో ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని ట్రంప్ ఆదివారం ఆరోపించారు. ఫ్రాన్స్, బ్రిటన్‌కు చెందిన నౌకలపై ఇరాన్ కాల్పులు జరిపిందని తెలిపారు. జలసంధిని మూసివేయడం వల్ల ఇరాన్‌కే రోజుకు 500 మిలియన్ డాలర్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన నేపథ్యంలో సోమవారం జరగనున్న చర్చలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

తెహెల్కా
సోమవారం 20 ఏప్రిల్ 2026

# ఘనంగా కూకట్‌పల్లిలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు
# వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలు





**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 19** కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు 50వ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బిజెపి సీనియర్ నాయకులు నాయినేని సూర్యప్రకాష్ రావు, హర్షణ పల్లి సూర్యరావు, మాధవరం కాంతారావు, రవి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొని,ప్రజాసేవలో నిత్యం ముందుండే నాయకుడిగా పేరుపొందిన రాజేశ్వర రావు కి వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ నాయకులు, సంఘసేవకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు ప్రత్యేకంగా హాజరై తమ అభిమానం వ్యక్తం చేస్తూ రాజేశ్వరరావు ని ఘనంగా సత్కరించారు. సమాజ సేవలో ఎల్లప్పుడూ అట్టడుగు వర్గాల కోసం నిలబడే నాయకుడిగా ఆయనను కొనియాడారు. బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు, ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు కూడా పాల్గొని ఆశీర్వచనాలు అందజేసి, సమాజంలో అన్ని వర్గాలను సమానంగా గౌరవించే నాయకుడిగా అభినందించారు. అలాగే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, సామాజిక సంస్థల ప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, మహిళా నాయకులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు తదితరులు కార్యక్రమానికి హాజరై పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందరి మనసులను గెలుచుకున్న నాయకుడిగా రాజేశ్వరరావు పై ప్రశంసలు కురిపించారు. కార్యక్రమం లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం అభిమానులు, కార్యకర్తలు భారీగా నినాదాలు చేస్తూ వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తెచ్చారు. పలువురు నాయకులు మాట్లాడుతూ రాజేశ్వరరావు గత ఎన్నో సంవత్సరాలుగా ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, సేవా కార్యక్రమాల ద్వారా వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. పేద ప్రజలకు సహాయం చేయడం, విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం, వైద్య సహాయం కల్పించడం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని, ఆయన నాయకత్వం కూకట్‌పల్లి ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడూ ఆశాకిరణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర రావు మాట్లాడుతూ తనపై ప్రేమాభిమానాలు చూపించి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవే తన జీవిత లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజల కోసం మరింత శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఒకే వేదికపైకి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం రాజేశ్వరరావు పై ప్రజల అభిమానానికి నిదర్శనంగా నిలిచింది. ఈ వేడుకలు కూకట్‌పల్లిలో విశేష ఆకర్షణగా నిలిచాయి.

# కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి టీపీసీసీ కన్వీనర్ పదవికి రాజీనామా



నేను గత 20 సంవత్సరాలుగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తను. ముఖ్యంగా NRI భాగంలో పార్టీ అభివృద్ధి కోసం నా శక్తి, సమయం, ప్రతిభను అంకితం చేశాను. పార్టీ సిద్ధాంతాలు, విలువలు నమ్మి ఎలాంటి వ్యక్తిగత ప్రయోజనం ఆశించకుండా సేవలందించాను. అయితే, ఇటీవల పార్టీ లో జరుగుతున్న పరిణామాలు నన్ను తీవ్ర నిరాశకు గురిచేశాయి. ముఖ్యంగా నా మార్గదర్శకుడు, ప్రజానాయకుడు అయిన శ్రీ ౧. జీవవఝుఅ =వ౧౧౧౧ గారి రాజీనామా నాకు తీవ్ర ఆవేదన కలిగించింది. ఆయన వంటి నిజాయితీ గల నాయకుడికి తగిన గౌరవం, స్థానం కల్పించకపోవడం బాధాకరం. అంతేకాక, నేను ఇన్ని సంవత్సరాలు కష్టపడి పనిచేసినా కూడా, నాకు తగిన గుర్తింపు లేదా బాధ్యత కల్పించకపోవడం మనసును మరింత కలచివేసింది. కృషి చేసిన కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం పార్టీ భవిష్యత్తుకు హానికరం అని నేను భావిస్తున్నాను. ఈ పరిస్థితుల్లో, నా ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి నా రాజీనామాను ఇస్తున్నాను. ఇది నా వ్యక్తిగతంగా చాలా కఠినమైన నిర్ణయం అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది సరైనదని భావిస్తున్నాను. ఇప్పటివరకు నాకు అవకాశం ఇచ్చిన పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు

# పెరిక బాలికల వసతి గృహం శంకుస్థాపన.



**ఎల్బీనగర్,గడ్డిఅన్నారం,మార్చి 19,తేహెల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని కమలనగర్ కాలనీ సాయిగార్డెన్స్ నందు నూతన పెరిక బాలికల వసతి గృహం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, హరీష్ రావు,మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మరియు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడే వారోత్సవాలను జయప్రదం చేయండి. సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షులు మాయ కృష్ణ.




**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** మేడే వారోత్సవాలను అన్నిరంగా ల వారు కలిసి నిర్వహించాలని అ ధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షులు మాయ కృష్ణ అన్నారు. సిఐటియు ఆఫీసులో వారు మా ట్లాడుతూ... రంగాల వారీగా మున్సిపల్ కార్మి కులు భవన నిర్మాణ కార్మికులు అమాలి బస్టాండ్ గ్యాస్ కార్మికు లంతా వారి కూడలిలో జెండాలు ఎగర వేసుకొని రైల్వే స్టేషన్ నుండి పట్టణంలో ర్యాలీగా వచ్చి రైతు బ జార్ వద్ద బహిరంగ సభను జయ ప్రదం చేయాలని వారు అన్నారు. పట్టణ కన్వీనర్ గంధమల్ల మాత య్య అధ్యక్షతన మేడే వారోత్సవా లనుజయప్రదం చేయాలని అన్నా రు. గతంలో ఉన్న 29 కార్మిక చట్టా లను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులకు చాలా నష్టదా యకమైన వని కాబట్టి ఆ లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాల ని ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇండ్లు లేని వారికి ఇళ్ల స్థలాలు కట్టిస్తామని కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేయా లని ప్రతి కార్మికునికి ఇన్సూరెన్స్ కల్పించి 25 లక్షల రూపాయలు ఇప్పించాలని అన్నారు. ఈ మేడేలో అధిక సంఖ్యలో కార్మి కులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఊదరి రామ చందర్,ఆడెపు వెంకటేష్,సిరిపం గి రవి,బొట్టు బాల నరసింహ,పడి గెల కుమార్, విజయ్, మాచర్ల సత్యమ్మ,కొమ్ము వరమ్మ,దేవరకొం డ మంజుల,భాగ్యమ్మ,సునీత,శ్యా మల,ఉడుత సోములు,కత్తెర పో యిన శంకర్,ప్రసాద్,మున్సిపల్ కార్మికులు భవన నిర్మాణ కార్మికు లు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్ కాలనీలో ఘనంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు





**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 19** కూకట్ పల్లి వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు, బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువులతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, బగ్ అమీర్ శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణరావు, సభ్యులు షామీర్పేట్ లచ్చ, చింతల యాదగిరి, తెల్ల సుధాకర్, మేన్ కమలాకర్, దండే శ్రీనివాసరావు, రాము, శేఖర్, వెంకట్ రెడ్డి, అశోక్, సంగీత్ నగర్ వాస్తవ్యులు కూతురు సురేష్, జె రాజు, సిహెచ్ రవి, కొమ్ము బాబు తదితరులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సాహెబ్ నగర్ డివిజన్ మినరల్ వాటర్ చలివేంద్రం ప్రారంభోత్సవం.

## అన్నదానం కన్నా గొప్పది మండు వేసవిలో జలదానం - దక్షిణ భారత గోరక్షక్ ప్రముఖ్ టి.యాదగిరిరావు.



**ఎల్బీనగర్, ఏప్రిల్ 19,తెహెల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** భగభగ మండుతున్న భానుడి ప్రతాపానికి తడారిపోతున్న గొంతుకల దాహం తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు - శ్రీరామ సేన నవీన్ వల్లోజు సామాజిక బాధ్యతగా గుర్తెరిగి సాహెబ్ నగర్ డివిజన్ ఇంజాపూర్ రహదారిలో బాటసారుల, వాహనచోదకుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు - జాగృతి అభ్యుదయ సంఘం ఛైర్మన్ భావన శ్రీనివాస్. వాడిపారేసే ప్లాస్టిక్ గ్లాసులు లేకుండా, మినరల్ వాటర్ మాత్రమే కాకుండా మజ్జిగ కూడా ఉచిత పంపిణీకి మా వెంకటేశ్వర కాలనీని వేదికగా ఎంచుకున్నందుకు నిర్వాహకులకు ధన్యవాదాలు, కాలనీ తరపున నా వంతు సహకారం కూడా అందిస్తాను - కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాటి రాంబాబు గౌడ్. బంకుల్లో పెట్రోల్ కొన్నట్లుగా ట్యాంకుల్లో వాటర్ కొనాల్సి రావడం వలన బ్యాంకుల్లో దాచుకున్న డబ్బు ఖర్చు కాకూడదనే ఆలోచనతో ఉచిత మినరల్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం - డాక్టర్ విజయ్ కుమార్. సూపర్ ఎల్.నినో ప్రభావంతో మునుపెన్నడూ లేని విధంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతూండటం వలన కొద్ది దూరం ప్రయాణానికి కూడా వేసవి తాపం ఆటంకం కాకూడదనే ఆలోచనతో గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సాహెబ్ నగర్ ఇంజాపూర్ రహదారిలో శ్రీ వెంకటేశ్వర వీకర్ సెక్షన్ కాలని గణేష్ మండపం వద్ద పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మినరల్ వాటర్ చలివేంద్రం ఈరోజు ప్రారంభించడం జరిగింది. శ్రీరామ సేన, జాగృతి అభ్యుదయ సంఘం, సంతోషి మాతా టెంపుల్, విప్రసేవా సమితి, శ్రీ వెంకటేశ్వర కాలని, రాజా పాల డైరి సంయుక్త ఆధ్వర్యంలో దాతల సహకారంతో షుమారు 2 నెలల పాటు ఈ చలివేంద్రం కొనసాగించాలనే ఆలోచనతో మొదలు పెట్టిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు, పురుషులు హాజరైనారు. పుట్టిన రోజు, పెళ్లి రోజు తదితర సంబరాలను తక్కువ ఖర్చుతో జరుపుకోవాలనేవారు కనీసం ఒక్కరోజు మజ్జిగ పంపిణీకి విరాళం ఇవ్వొచ్చునని వంశీకృష్ణ అన్నారు. కార్యక్రమంలో పై వక్తలతో పాటు గోపాల్ దాస్ రాము, గాయత్రి నగర్ అధ్యక్షురాలు రాధా విష్ణు మోహన్, నాగిరెడ్డి కాలని అధ్యక్షులు జి.వెంటేష్ గౌడ్, శివ శంకర్, జాగృతి ప్రతినిధులు యాదా రామలింగేశ్వరరావు, శ్రీరాములు గౌడ్, శరత్ నలమార, సత్యనారాయణ, కోటేశ్వర్రావు, కాశెట్టి ప్రకాష్ శెట్టి, భాస్కర్, శ్రీధర్ శర్మ, వెంకటేశ్వర కాలనీ ప్రతినిధులు రాజు గౌడ్, బొమ్మరాజు శ్రీనివాస్, జైపాల్, లక్ష్మయ్య, రమేష్, గాయత్రి నగర్ ప్రతినిధులు శ్రావణి సమీర్, నీనా భవాని, మీనాక్షి, నాగిరెడ్డి కాలని ప్రతినిధులు పద్మావతి, సి.హెచ్. వెంకటేష్, కె.వి.రమణయ్య, వాసవి, జయరాం, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు...

# తల్లిదండ్రులకు మెసేజ్ పంపి అదృశ్యమైన భరత్ కుమార్



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 19 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన అడిల్ల సాంజీవ (55),వృత్తి కూలి,తన కుమారుడు అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు, ఆయన కుమారుడు అడిల్ల భరత్ కుమార్ (30),ప్రైవేట్ ఉద్యోగి, సుమారు నెల రోజుల క్రితం నంది వనపర్తి ప్రాంతానికి చెందిన పూజ అనే యువతితో నిశ్చితార్థం జరిగింది. అయితే, 18-04-2026 తేదీన మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో భరత్ కుమార్ తన తండ్రికి మొబైల్ ద్వారా సందేశం పంపించి, నిశ్చితార్థం అనంతరం తాను రక్త క్యాన్సర్‌తో బాధపడుతున్నట్టు తెలిసిందని, ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పలేకపోతున్నానని,ఇంట్లో ఉండలేనని తెలియజేశాడు. ఇక తనను వెతకవద్దని పేర్కొంటూ ఇంటి నుండి ఎక్కడికో వెళ్లిపోయాడు. తర్వాత ఆయన మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండడంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో మరియు బంధువుల వద్ద గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. అదృశ్యమైన వ్యక్తి గోరువర్ణం, ఎత్తు సుమారు 5.5 అడుగులు, హిందీ, ఇంగ్లీష్,తెలుగు భాషలు మాట్లాడగలడు. ఇంటి నుండి వెళ్లే సమయంలో ఎరుపు రంగు చెక్స్ షర్ట్,ఆర్మీ గ్రీన్ రంగు షార్ట్ ధరించి ఉన్నాడు. ఈ మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సీజన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మల్టీడిసిప్లినరీ మెడికల్ క్యాంప్ కు విశేష స్పందన..




**హైదరాబాద్ : ఏప్రిల్ 19;** బాగ్ అంబర్‌పేట్ లోసీజన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మల్టీడిసిప్లినరీ మెడికల్ క్యాంప్ కు విశేష స్పందన లభించింది. సీజన్స్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ హరి చరణ్, డైరెక్టర్ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత ఆరోగ్య శిబిరానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, ఉస్మానియా యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు మధుసూదన్ రెడ్డి హాజరై మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన సీజన్ హాస్పిటల్ యాజమాన్యాన్ని వారు అభినందించారు.

ఈ సందర్భంగా డాక్టర్ హరి చరణ్ మాట్లాడుతూ.. వైద్య పరీక్షల ద్వారా వ్యాధి లక్షణాలను ముందుగానే కనుగొని తగిన చికిత్స తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు. ఈ ఉచిత క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేద ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి నివారణ చర్యలను వైద్యులు వివరించారు. వైద్యుల సలహా మేరకు ఉచిత మందుల పంపిణీ చేశారు

# బస్టాండ్ ఏరియాలో 'లక్కీ ఫ్రెండ్స్ ఫ్యాషన్' షాప్

## ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవి కుమార్.







**యాదాద్రి భువనగిరితేహెల్కా న్యూస్:** పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఏరి యాలో బుధవారం 'లక్కీ ఫ్రెండ్స్ ఫ్యాషన్' నూతన షాపును మున్సి పల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యజమాని సిరికొండ శివకుమార్ కి శుభాకాం క్షలు తెలిపారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడు తూ... వ్యాపారులు ప్రజలకు నాణ్యమైన వస్తువులను సరసమైన ధరలకు అందించాలి. కస్టమర్ల నమ్మకాన్ని నిలబెట్టుకుంటే వ్యాపారం అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షాపు యజమా ని,కుటుంబ సభ్యులు మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ని,పీసీసీ డెలిగేట్ తం గళ్ళపల్లి రవికుమార్ ని శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సీని యర్ నాయకులు నజీర్ భాయ్, రఫీద్దీన్,సేవాదళ్ నాయకులు వా జిద్ భాయ్,కాంగ్రెస్ నాయకులు కూర శివకుమార్, సేవాదళ్ అధ్య క్షులు సామల రవీందర్,కరీం భా య్, షాపు యజమాని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కవితక్క నూతన రాజకీయ పార్టీకి ఉమామహేశ్వరంలో ప్రత్యేక పూజలు.

### మేడ్చల్‌లో 25న పార్టీ ప్రకటనకు ముందుగా

### శైవక్షేత్రంలో ఆశీస్సులు కోరిన నేతలు

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 19 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, తెలంగాణ ఆడబిడ్డగా పేరొందిన కవితక్క ఈనెల 25వ తేదీన మేడ్చల్ వేదికగా ప్రకటించబోయే నూతన రాజకీయ పార్టీ విజయవంతం కావాలని కోరుతూ నాగర్‌కర్నూల్ జిల్లా నలమల్ల పర్వతశ్రేణుల్లోని ప్రసిద్ధ శైవక్షేత్రం ఉమామహేశ్వరంలో ఆదివారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయకిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి. స్వామివారిని దర్శించుకుని,కవితక్క



తీసుకోబోయే రాజకీయ నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశను తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ,తెలంగాణ సంస్కృతి,అస్తిత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన కవితక్క ఇప్పుడు ప్రజల కోసం రాజకీయాల్లోకి రావడం సంతోషకరమని తెలిపారు. ఆమె అడుగులు ప్రజా సేవ,రాష్ట్ర అభివృద్ధి దిశగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈనెల 25న మేడ్చల్‌లోని శ్రీ అద్వయ కన్వెన్షన్ (మునీరాబాద్) వేదికగా జరగబోయే పార్టీ ప్రకటన చారిత్రాత్మక ఘట్టమవుతుందని పేర్కొన్నారు. కొత్త పార్టీ ప్రజా సంక్షేమాన్ని ధ్యేయంగా తీసుకుని ముందుకు సాగాలని, ప్రజల మద్దతు విస్తృతంగా లభించాలని ఉమామహేశ్వరుని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కవితక్క గారు వేయబోయే ఈ అడుగుకు మద్దతుగా అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు

# ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు - కేఎల్ఆర్

### జిహెచ్ఎంసి విలీనంతో

### మహేశ్వరం శరవేగ అభివృద్ధి

### ఘనంగా రావిర్యాలలో

### ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు.

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 19 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రావిర్యాల గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. లబ్ధిదారులతో కలిసి స్వీట్లు పంచుకొని,సహపంక్తి భోజనంలో పాల్గొన్న కేఎల్ఆర్,ప్రజలతో సన్నిహితంగా మమేకమయ్యారు. ప్రతి కుటుంబానికి ఇల్లు మాత్రమే కాకుండా కడుపునిండా భోజనం అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గాన్ని జిహెచ్ఎంసిలో విలీనం చేయడం వల్ల మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయి సదుపాయాలు,సంస్థలు ఈ ప్రాంతానికి రానున్నాయని,దీని ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. రావిర్యాల గ్రామంలో ఇప్పటికే 70 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని,గతంలో కూడా పక్కా గృహాలు, స్థలాలు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక స్థానం ఉందని స్థానిక నాయకులు వెల్లడించారు. సమీప







ప్రాంతాల్లో పరిశ్రమలు పెరుగుతుండటంతో ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తున్నాయని, భవిష్యత్తులో స్కిల్ యూనివర్సిటీ ద్వారా మరింత ఉపాధి కల్పిస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్లి లలిత విగ్రహ ప్రతిష్ఠాపన సన్నాహక సమావేశం.

**యాదాద్రి భువనగిరితేహెల్కా న్యూస్:** తెలంగాణగాన కోకిల బెల్లి లలిత విగ్రహ ప్రతిష్టాపన సన్నాహక స మావేశం జిల్లా కేంద్రంలోని వా.ఎ హోటల్ లో జరిగింది.
బెల్లి లలిత కుమారుడు సూర్య ప్ర కాష్ ఆధ్వర్యంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన సన్నాహక సమావేశం లో తెలంగాణ ఉద్యమకారులు, బెల్లి లలిత కుటుంబ సభ్యులు, లలిత అభిమానులు పెద్ద సంఖ్య లో హాజరయ్యారు. బెల్లి లలిత అ మరురాలై ఏళ్లుగడుస్తున్నా తెలం గాణ సాధించుకున్నా తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన బెల్లి లలిత విగ్రహాన్ని నెల కొల్పుకోలేక పోవటం పట్ల విషాదం విస్మయం వ్యక్తం చేశారు. బెల్లి లలిత త్యాగ నిరతిని,పోరాట పటిమను ఎత్తి పట్టి ఆమె ఆశయాల సాధన కోసం కృషి చేయాలని అందరూ చేయి చేయి కలిపారు.
ఆ క్రమంలోనే రాజకీయాలకు,పా ర్టీలకు అతీతంగా అందరూ



కలిసి విగ్రహ ప్రతిష్ఠాపన కోసం కృషి చే యాలని తీర్మానించారు.
విగ్రహ ఏర్పాటు కోసం,విగ్రహ ఎం పిక కమిటీ,విగ్రహ ఏర్పాటు స్థల ఎంపిక కమిటీ, వనరుల కమిటీ ఏర్పాటయ్యాయి.
విగ్రహ సన్నాహక కమిటీ సమన్వ య కర్తలుగా బెల్లి లలిత కుమా రుడు సూర్యప్రకాష్,జన్ని వెన్నెల వ్యవహరించనున్నారు.
బెల్లి లలిత జీవిత,పోరాట చరిత్ర ను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఓ పుస్తకాన్ని కూడా తీసుకురావా లని నిర్ణయించారు. పుస్తకం కోసం రచనలు, బెల్లి లలితతో ఉన్న జ్ఞా పకాలు,అనుభవాలను ప్రతి ఒక్క రూ రాసి పంపాలని కోరారు.
బెల్లి లలిత విగ్రహప్రతిష్ఠాపన కమి టీ సమావేశంలో భట్టు రామచంద్ర య్య,సామ మల్లారెడ్డి,తంగెళ్లపల్లి రవికుమార్,పూస శ్రీనివాస్,భువ నగిరి శ్రీనివాస్ నేత,శ్రీనివాసా చా ర్యులు,దయ్యాల రామనర్సయ్య, ఏశా పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం.

### అన్నదానం కన్నా గొప్పది మండు వేసవిలో జలదానం - ఇన్స్పెక్టర్ రవి బాబు.



**ఎల్బీనగర్, ఏప్రిల్ 19,తేహేల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** ఎల్.బి.నగర్ యువ నాయకులు ముద్దగౌని మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో వైదేహి నగర్ మెయిన్ రోడ్డులో కరెంట్ ఆఫీస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంను వనస్థలిపురం పోలీస్ ఇన్స్పెక్టర్ రవి బాబు ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భగభగ మండుతున్న భానుడి ప్రతాపానికి తడారిపోతున్న గొంతుకల దాహం తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేయడం మునుపెన్నడూ లేని విధంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతూండటం వలన కొద్ది దూరం ప్రయాణానికి కూడా వేసవి తాపం ఆటంకం కాకూడదనే ఆలోచనతోచలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారిని అభినందించారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పలువురు స్థానికులకు, పాదచారులకు, బైకు మీద వెళ్ళేవారికి మజ్జిగ ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంలో సబ్ ఇన్స్పెక్టర్ రవి,శాండి, సోను, ధీరజ్, నవీన్ తదితరులుపాల్గొన్నారు.

## యువత జీవిత వికాసం వైపు అడుగులు వెయ్యాలి.....

### మేర యువ భారత్ సభ్యులు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 19** జే ఎన్ టి యూ లో మేరా యువ భారత్ కూకట్పల్లి బ్లాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమానికి యువభారత్ సభ్యులు కుమార్ యాదవ్ జిల్లా యువజన అధికారి ఐజయ్య తో కలిసి హాజరై యువతను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యువత పెడదారిన పడకుండా ఉన్నత ఆశయంతో వికాసం వైపు అడుగులు వేయాలని అన్నారు. ఐజయ్య మాట్లాడుతూ యువత మై భారత్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకుని ప్రభుత్వాల నుండి వచ్చే సహకారాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. సేవా కార్యక్రమాలు చేస్తూ దేశ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు రామకృష్ణారెడ్డి, సందీప్, జయరాం, సాయిరాం, శ్రీధర్, రేవంత్, కృష్ణ ఇతర యువత పాల్గొన్నారు.

## వివిధ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసిన మాధవరం రోజా దేవి రంగారావు



**కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 19** కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానం కూకట్పల్లి నందు జరగబోయే ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున సాయంత్రం 5:00 గంటలకు శ్రీ గరుత్మంతుడు, హనుమద్ మూర్తుల శోభాయాత్ర కార్యక్రమం, 29వ రోజున ఆంజనేయ స్వామికి, గరుత్మంతుడు స్వామికి ప్రజలందరిచే పాలాభిషేకం, 01వ రోజున శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి కరకమలములచే ఆంజనేయస్వామికి, గరుత్మంతుడు స్వామికి విరాట్ మూర్తులకు మహా కుంభ ప్రోక్షణ కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను వివేకానంద నగర్ డివిజన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని శ్రీ అభయాంజనేయ స్వామి సమేత కోదండరామాలయం వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వీకర్ సెక్షన్ వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్, శ్రీ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయం పిజెఆర్ పంక్షన్ హాల్ దెగ్గర వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్ శ్రీ ఆంజనేయ స్వామి యస్వామి దేవాలయం వేంకటేశ్వర నగర్ 34 బ్లాక్, శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం రామకృష్ణ నగర్, నల్ల పోచమ్మ దేవాలయం రిక్షా పుల్లర్స్ కాలనీ లలో స్థానిక దేవాలయాల కమిటీ మెంబర్స్ కి స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ ల కమిటీ మెంబర్స్ కి ఆహ్వాన పత్రికని అందజేసి కార్యక్రమాలన్నింటికీ వచ్చి సీతారామచంద్ర స్వామి, ఆంజనేయ స్వామి, గరుత్మంతుడు స్వామి వార్ల ఆశీస్సులు పొందవలసిందిగా మనవి చేసిన మాజీ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం మాజీ చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, స్థానిక దేవాలయాల కమిటీ మెంబర్లు, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ ల కమిటీ మెంబర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

manepally Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

| | | |
|---|---|---|
| 24 kt | ₹ 1,55,770 | 10gms |
| 22 kt | ₹ 1,42,800 | 10gms |
| SILVER | ₹ 2,79,900 | 1kg |

Contact: 6309 111299 | 99120 10888



# వ్యాపారం

## బంగారం, వెండి కాదు.. ఇప్పుడు దీనిదే

## హవా.. కాసుల వర్షం కురిపిస్తున్న వైట్ మెటల్..



మీరు ఇంకా బంగారం, వెండి రేట్ల గురించే చర్చిస్తున్నారా..? అయితే మీరు ఒక పెద్ద అప్‌డేట్‌ను మిస్ అవుతున్నట్టే.. ఒకప్పుడు ఇంటి సామాన్లకే పరిమితమైన అల్యూమినియం.. ఇప్పుడు ఇన్వెస్ట్‌మెంట్ మార్కెట్‌ను షేక్ చేస్తోంది. లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్‌లో నాలుగేళ్ల రికార్డులను తిరగరాస్తూ.. కిలో రూ.375 మార్కును తాకిన ఈ లోహం.. ఇన్వెస్టర్లకు బంగారు బాతులా మారింది. అక్షయ తృతీయ అనగానే అందరి దృష్టి బంగారం, వెండి ధరల మీద ఉంటుంది. ఈ ఏడాది బంగారం ధర 10 గ్రాములకు రూ.1.54 లక్షలు దాటితే, వెండి కిలో రూ.2.50 లక్షల మార్కును తాకింది. కానీ సైలెంట్‌గా దూసుకుపోతూ ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపిస్తున్న మరో లోహం ఉంది.. అదే అల్యూమినియం. గత నాలుగేళ్లలో ఎన్నడూ లేనంతగా లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్‌లో దీని ధరలు గరిష్ట స్థాయికి చేరుకోవడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. భారత మార్కెట్‌లో అల్యూమినియం ధర ప్రస్తుతం కిలోకు రూ.375కు చేరుకుంది. బంగారం లాంటి ఖరీదైన లోహాల కంటే అల్యూమినియంలో వృద్ధి శాతం ఎక్కువగా ఉండటంతో పెట్టుబడిదారులు అటువైపు మొగ్గు చూపుతున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల యారీలో బరువు తగ్గించడం కోసం అల్యూమినియం వాడకం విపరీతంగా పెరిగింది. బ్యాటరీ కేసింగ్స్ నుంచి బాడీ పార్ట్స్ వరకు దీనికే ప్రాధాన్యత ఇస్తున్నారు. సోలార్ ప్యానెల్స్, విండ్ టర్బైన్ల తయారీలో అల్యూమినియం కీలక పాత్ర పోషిస్తోంది. చైనా, భారత్ వంటి దేశాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఈ లోహానికి భారీ గిరాకీ ఏర్పడింది.

ధరలు పెరగడానికి అసలు చిక్కు ఎక్కడ?
డిమాండ్ ఎంత ఉన్నా, సరఫరా మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కొన్ని యుద్ధాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అల్యూమినియం ఉత్పత్తిని దెబ్బతీశాయి.
యుద్ధాల ప్రభావం: ఉక్రెయిన్, మధ్యప్రాచ్య దేశాల్లో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల సప్లై చైన్ అతలాకుతలమైంది.
విద్యుత్ ఖర్చులు: అల్యూమినియం తయారీకి భారీగా విద్యుత్తు అవసరం. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో విద్యుత్ ధరలు పెరగడం వల్ల ఉత్పత్తి వ్యయం పెరిగి, అది నేరుగా కస్టమర్ల మీద పడుతోంది.
నిల్వలు తగ్గడం: లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్ వేర్‌హౌస్‌లలో నిల్వలు క్రమంగా తగ్గుతుండటం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోంది.

## ఈ చిన్న ట్రిక్ తెలిస్తే రోజూ రూ. 6 వేలు మీ సొంతం.. ఎంత ఇన్వెస్ట్ చేయాలంటే..



స్టాక్ మార్కెట్‌లో రోజుకు రూ. 5-6 వేలు సంపాదించడానికి కనీసం రూ. 1 లక్ష పెట్టుబడి అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఆప్షన్స్ ట్రేడింగ్ ద్వారా ఇది సాధ్యమే, అయితే మార్కెట్‌పై సరైన అవగాహన, నాలెడ్జ్ ఉండాలి. రిస్క్ స్థాయిని బట్టి రిటర్న్స్ మారుతాయని..ప్రస్తుతం యువతలో స్టాక్ మార్కెట్ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం సంపాదించాలనే ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా ఆప్షన్స్ ట్రేడింగ్ ద్వారా రోజువారీగా రూ. 5,000 నుంచి రూ. 6,000 సంపాదించి, నెలకు లక్ష రూపాయల ఆదాయాన్ని చేరుకోవడం సాధ్యమేనని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడ్డారు. అయితే, ఈ మార్గాన్ని ఎంచుకునే వారు మార్కెట్ పరిస్థితులతో పాటు నష్టాలను కూడా ఎదుర్కొనేలా వ్యూహాలను కలిగి ఉండాలని స్పష్టం చేశారు.
పెట్టుబడి రకాలు, వాటితో ముడిపడి ఉన్న రిస్క్ గురించివిశ్లేషిస్తూ.. సురక్షితమైన బ్యాంక్ డిపాజిట్ల నుంచి అత్యంత రిస్క్‌తో కూడిన ఆప్షన్స్ ట్రేడింగ్ వరకు వివిధ రకాలు ఉన్నాయని తెలిపారు. బ్యాంక్ డిపాజిట్లు లేదా పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాల్లో రిస్క్ ఉండదు కానీ, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే వాటి నుంచి వచ్చే లాభం చాలా తక్కువగా ఉంటుంది. అదే సమయంలో స్టాక్ మార్కెట్, ముఖ్యంగా ఆప్షన్స్ ట్రేడింగ్ అనేది 'అధిక రిస్క్ ఉ అధిక లాభం' అనే సూత్రంపై పనిచేస్తుంది. మార్కెట్ అవగాహన ఉన్నవారు ఒకే రోజులో పెట్టుబడికి మించిన లాభాలను ఆర్జించిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు.
మరోవైపు, భారత స్టాక్ మార్కెట్ ముఖచిత్రం గడిచిన కొన్నేళ్లలో గణనీయంగా మారింది. సెబీ (రాజుదీ×) ఇటీవల ట్రేడింగ్‌లో లివరేజ్, ఎక్స్‌పోజర్ నియమాలను కఠినతరం చేసింది. దీనివల్ల గతంలో ఉన్నట్లుగా తక్కువ పెట్టుబడితో భారీ మొత్తంలో ట్రేడింగ్ చేయడం ఇప్పుడు సాధ్యం కాదు. మార్కెట్ గరిష్ట స్థాయిలో ఉన్నప్పుడు ఇది ఇన్వెస్టర్ల భద్రతకు అవసరమని నిపుణులు భావిస్తున్నారు. కేవలం అదృష్టాన్ని నమ్ముకుని కాకుండా, మార్కెట్ సబ్జెక్టును క్షుణ్ణంగా చదువుకుని ప్రవేశించడం ద్వారా మాత్రమే ఈ రంగంలో నిలదొక్కుకోగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
స్టాక్ మార్కెట్, ఆప్షన్స్ ట్రేడింగ్ తీవ్రమైన ఆర్థిక నష్టభయంతో కూడుకున్నవి. ఇందులో లాభాలు ఎంత ఆకర్షణీయంగా ఉంటాయో, నష్టాలు కూడా అంతే వేగంగా సంభవించే అవకాశం ఉంటుంది. ఈ కథనంలో పేర్కొన్న విషయాలు కేవలం సమాచారం, అవగాహన కోసం మాత్రమే. ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు దయచేసి సెబీ రిజిస్టర్డ్ ఫైనాన్షియల్ అడ్వైజర్‌ను సంప్రదించండి.



# క్రీడలు

## చితక్కొట్టిన ప్రియాన్ష్, కూపర్.. లక్నోపై పంజాబ్ భారీ విజయం..!





ఐపీఎల్ 19లో పంజాబ్ కింగ్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ఎదురైన ప్రత్యర్థినల్లా మట్టికరిపిస్తున్న శ్రేయస్ అయ్యర్ సేన ఈసారి లక్నో సూపర్ జెయింట్స్‌కు తమ పంచ్‌ను రుచిచూపింది. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(93), కూపర్ కొన్నొల్లీ(87)ల విధ్వంసకాండతో 254 రన్స్ కొట్టిన పంజాబ్ ఆపై లక్నోను వణికించింది. ఆరంభం నుంచి తడబడిన లక్నో మర్క్‌రమ్(42) పోరాటంతో రన్స్‌కు పరిమితమైంది. పంజాబ్ ఖాతాలో ఐదో విజయం చేరగా.. పంత్ బృందానికి నాలుగో ఓటమి ఎదురైంది.ముల్లన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్ పంజాకు లక్నో సూపర్ జెయింట్స్ విలవిలలాడింది. ఆదివారం డబుల్ హెడర్ రెండో మ్యాచ్‌లో పంజాబ్ దెబ్బకు లక్నో బదులివ్వలేకపోయింది. బౌలర్ల వైఫల్యంతో భారీ స్కోర్ సమర్పించుకున్న లక్నో.. 255 పరుగుల ఛేదనలో ఏ కోశాన లక్ష్యం దిశగా సాగలేదు. ఓపెనర్‌గా వచ్చిన ఆయుశ్ బదొని(35) ఔట్ చేసి లక్నోను ఒత్తిడిలో పడేశాడు.విధ్వంసక హిట్టరైన మిచెల్ మార్ష్(40), రిషభ్ పంత్(43)లు రాణించినా పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. హిట్టర్ పూరన్(9) విఫలమవ్వగా.. ఎడెన్ మర్క్‌రమ్(42), ముకుల్ చౌదరీ(21 నాటౌట్)లు పోరాడారు. కానీ, రన్‌రేటు అంతకంతకూ పెరిగిపోవడంతో వీరేమీ చేయలేకపోయాడు. లక్నో రెండొందలకే పరిమితవ్వగా పంజాబ్ 54 పరుగుల తేడాతో గెలుపొంది అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది.
దంచికొట్టిన కుర్రాళ్లు..ఐపీఎల్‌లో రికార్డుల మోతకు తెరదీసింది పంజాబ్ కింగ్స్. టోర్నీలో అజేయంగా దూసుకెళ్తున్న ఆ జట్టు ముల్లన్‌పూర్‌లో భారీ స్కోర్‌తో లక్నో సూపర్ జెయింట్స్‌ను భయపెట్టింది. టాస్ ఓడినా పంజాబ్‌కు శుభారంభం దక్కకున్నా.. కుర్రాళ్లు శివాలెత్తిపోయారు. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(0)ను తొలి ఓవర్లోనే ఔటైనా.. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లకు ప్రియాన్ష్ ఆర్య(93) చుక్కలు చూపించాడు. కూపర్ కొన్నొల్లీ(87) తో కలిసి విధ్వంసకాండ రచించిన ఈ కుర్రాడు మెరుపు అర్ధ శతకంతో రెచ్చిపోయాడు.బౌలర్ మారినా బంతి గమ్యం స్టాండ్స్‌లోకి లేదా బౌండరీ గీత దాటించడమే లక్ష్యంగా వీరిద్దరూ చెలరేగారు. ఇద్దరూ పోటాపోటీగా బౌండరీలు బాదేయగా పంజాబ్ స్కోర్ రాకెట్ వేగంతో పరుగులు తీసింది. శతకాల దిశగా దూసుకెళ్లిన ఈ జోడీని ప్రిన్స్ యాదవ్(2-25) విడదీసి లక్కు ఊరటనిచ్చాడు.

## కోల్‌ఖాతా తెరిచె.. నైట్‌రైడర్స్‌కు తొలి విజయం





ఈ సీజన్‌లో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో ఐదు పరాభవాల (ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు) తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్ ఎట్టకేలకు గెలుపు బోణీ కొట్టింది. అన్ని విభాగాల్లో విఫలమవుతూ ఇంటాబయటా తీవ్ర విమర్శల పాలవుతున్న కేకేఆర్.. ఆదివారం ఉత్కంఠ పోరులో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించి ఆ జట్టు జోరుకు అడ్డుకట్ట వేసింది. మెరిసిన రింకూకోల్‌కతా: ఈ సీజన్‌లో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో ఐదు పరాభవాల (ఒక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు) తర్వాత కోల్‌కతా నైట్‌రైడర్స్ ఎట్టకేలకు గెలుపు బోణీ కొట్టింది. అన్ని విభాగాల్లో విఫలమవుతూ ఇంటాబయటా తీవ్ర విమర్శల పాలవుతున్న కేకేఆర్.. ఆదివారం ఉత్కంఠ పోరులో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించి ఆ జట్టు జోరుకు అడ్డుకట్ట వేసింది. ఇరుజట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్‌లో చివరి ఓవర్ దాకా నువ్వానేనా అన్నట్టుగా సాగిన పోరులో రాజస్థాన్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించి విజయాల ఖాతా తెరిచింది.బంతితో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' వరుణ్ చక్రవర్తి (3/14), సునీల్ నరైన్ (2/26) ప్రత్యర్థిని 155/9కే కట్టడి చేయగా బ్యాట్‌తో వైస్ కెప్టెన్ రింకూ సింగ్ (34 బంతుల్లో 53 నాటౌట్, 5 ఫోర్లు, 2 సిక్సులు) ఒత్తిడిలోనూ అద్భుత ఇన్నింగ్స్‌తో మరో రెండు బంతులుండగానే ఆ జట్టును విజయతీరాలకు చేర్చాడు. మొదట వైభవ్ సూర్యవంశీ (28 బంతుల్లో 46, 6 ఫోర్లు, 2 సిక్సులు), యశస్వీ జైస్వాల్ (29 బంతుల్లో 39, 4 ఫోర్లు, 2 సిక్సులు) మినహా మిగిలినవారు విఫలమవడంతో రాజస్థాన్ సరిగ్గా 20 ఓవర్లకు 155 పరుగులు మాత్రమే చేయగలిగింది. రాయల్స్‌కు ఇది వరుసగా రెండో ఓటమి.
71/0.. వైభవ్, యశస్వీ మెరుపులతో ఫస్ట్ బ్యాటింగ్‌కు వచ్చిన రాయల్స్ 7 ఓవర్లకు చేసిన స్కోరది. భారీ మెరుపులేమీ లేకపోయినా ఓపెనర్లిద్దరూ గట్టి పునాది వేయడంతో రాజస్థాన్ భారీ స్కోరుపై కన్నేసినట్టే అనిపించింది. కానీ వరుణ్ రాకతో కథ మారిపోయింది. 9వ ఓవర్లో అతడు.. వైభవ్‌ను ఔట్ చేసి కేకేఆర్‌కు తొలి బ్రేక్ ఇచ్చాడు. అతడి టీ20 కెరీర్‌లో ఇది 200వ వికెట్ కావడం గమనార్హం. తన మరుసటి ఓవర్లో అతడు.. ఫామ్‌లో ఉన్న జురెల్ (5)నూ బోల్తా కొట్టించాడు. ఆ వెంటనే నరైన్.. జైస్వాల్‌ను పెవిలియన్‌కు పంపడంతో రాయల్స్ స్కోరువేగం నెమ్మదించింది. కెప్టెన్ పరాగ్ (12) మరోసారి విఫలమవగా నరైన్ తన ఆఖరి ఓవర్లో ఫెరీరా (7)నూ ఔట్ చేసి రాయల్స్‌ను కోలుకోనీయకుండా చేశాడు. 19వ ఓవర్లో కార్తీక్.. ఐదు బంతుల వ్యవధిలో జడేజా (9), హెట్‌మెయర్ (15), బిష్ణోయ్‌ను ఔట్ చేశాడు.

### నిలిచిన రింకూ

ప్రత్యర్థిని తక్కువ స్కోరుకు నిలువరించిన కేకేఆర్‌కు ఛేదన అంత తేలిక కాదని ఆరంభంలోనే తెలిసొచ్చింది. 5 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన కోల్‌కతా ఇన్నింగ్స్ కూడా పడుతూ లేస్తూ సాగింది. ఖాతా తెరవకుండానే సీఫర్ట్, రహానే పెవిలియన్ చేరగా రఘువంశీ (10), నాలుగు బౌండరీలు, ఓ సిక్స్‌తో దూకుడగా ఆడిన గ్రీన్ (27), రోమన్ పావెల్ (23) కూడా నిరాశపరచడంతో ఆ జట్టు ఒకదశలో 85/6తో ఓటమిదిశగా సాగింది. కానీ రింకూ మాత్రం పట్టు వదల్లేదు. అనుకుల్ రాయ్ (16 బంతుల్లో 29 నాటౌట్, 1 ఫోర్, 2 సిక్సులు) అతడికి మంచి సహకారం అందించాడు. 4 ఓవర్లలో ఆ జట్టు విజయానికి 40 పరుగులు అవసరమవగా ఆర్చర్ బౌలింగ్‌లో రెండు ఫోర్లతో రింకూ గేర్ మార్చాడు. అనుకుల్ సైతం బ్యాట్ ఝుళిపించి 4, 6 బాది ఒత్తిడిని తగ్గించాడు.

### సంక్షిప్త స్కోర్లు

రాజస్థాన్: 20 ఓవర్లకు 155/9 (వైభవ్ 46, జైస్వాల్ 39, వరుణ్ 3/14, కార్తీక్ 3/22);
కోల్‌కతా: 19.4 ఓవర్లకు 161/6 (రింకూ 53లి, అనుకుల్ 29లి, జడేజా 2/8, బర్గర్ 1/20)

# జపాన్‌లో రష్మిక మందన్నా రేర్ రికార్డు!



అదృష్టం అంటే రష్మిక. రష్మిక అంటే అదృష్టం. అన్నట్లు ఆమె కెరీర్ లో ఎలా ఎదిగారు? అన్నది చెప్పాల్సిన పనిలేదు. అదృష్టంతో పాటు ప్రతిభ కూడా తోడవ్వడంతో భారతీయ చలన చిత్ర పరిశ్రమలో అమ్మడు వేగంగా ఎదిగింది. ఈ నేపథ్యంలో తాజాగా రష్మిక మందన్నా కీర్తి కిరీటంలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం చేరింది. జపాన్ రాజధాని టోక్యోలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే క్రంచీ రోల్ అనిమే అవార్డ్స్ 2026 వేడుకకు అమ్మడిని ప్రెజెంటర్‌గా ఆహ్వానం అందుకున్నారు. ఈ వేదికపై వరుసగా రెండోసారి అవార్డులను అందజేయనున్న తొలి భారతీయ నటిగా రష్మిక సరికొత్త రికార్డును సృష్టించింది. రష్మిక తొలిసారి పాల్గొని ఆశ్చర్యపరిచారు. తాజాగా మరోసారి 10వ వార్షికోత్సవ వేడుకకు కూడా ఆమెను ప్రెజెంటర్‌గా ఎంపిక చేయడం విశేషం. ఇది ఆమె గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్‌కు నిదర్శనంగా నిలుస్తోంది. రష్మికకు వ్యక్తిగతంగా కూడా అనిమే ని ఎంతో గౌరవిస్తారు. ఆమె చిన్నప్పటి నుండి జపనీస్ యానిమేషన్ చిత్రాలను, సిరీస్‌లను ఎంతో ఆసక్తిగా చూసేవారు. తనకు ఇష్టమైన రంగంలోనే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల రష్మిక హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ వేడుక ద్వారా ఆమె హాలీవుడ్ , జపనీస్ సినీ దిగ్గజాలతో వేదికను పంచుకోనున్నారు. రష్మిక సినిమాలకే పరిమితం కాకుండా అంతర్జాతీయ ఫ్యాషన్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరించడం, ఇలాంటి గ్లోబల్ ఈవెంట్లలో పాల్గొంటూ రష్మిక తన పరిధిని విస్తరించుకుంటున్నారు. దక్షిణాది నుండి బాలీవుడ్ వరకు తన నటనతో మెప్పించిన రష్మిక అంతర్జాతీయ వేదికలపై భారతీయ సినిమా ఖ్యాతిని చాటుతున్నారు. జపాన్ వంటి దేశాల్లో కూడా ఆమెకు ఉన్న ఫాలోయింగ్ ఈ ఆహ్వానంతో మరోసారి రుజువైంది. రష్మిక సినిమాల విషయానికి వస్తే? ప్రస్తుతం చేతినిండా భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉంది. విజయ్ దేవరకొండతో రణబాలి, లేడీ ఓరియెంటెడ్ చిత్రం మైసాలో నటిస్తోంది. బాలీవుడ్ లో కాక్ టెయిల్ 2 లోనూ నటిస్తోంది.

# తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా నూతన చిత్రం 'రెటీనా' ప్రారంభం



అల్లం రాజు దర్శకత్వంలో మనీష్, సోనియానాయుడు, ప్రీతీ హెస్సోనా హీరో హీరోయిన్లుగా పార్వతి సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.1 చిత్రం ఆదివారం రామానాయుడు స్టూడియోలో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవంలో ప్రముఖ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ మూహూర్తం షాట్ పై క్లాప్ నివ్వగా, 'రజాకార్' దర్శకుడు యాట సత్యనారాయణ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి షాట్ కు 'కమిటీ కుర్రోళ్ళు'ఫేమ్ యశ్వంత్ పెండ్యాల దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి పార్వతి నిర్మాత. ఈ సందర్భంగా 'రజాకార్' దర్శకుడు యాట సత్యనారాయణ మాట్లాడుతూ ... ఈ సినిమా కథ నేను విన్నాను. చాలా బావుంది. అన్ని వర్గాల ప్రేక్షకులు ఈ సినిమా కథతో ప్రయాణం చేస్తారు. సినిమా దర్శకుడు అల్లం రాజుఎంతో చక్కగా ఈ సినిమాని తెరకెక్కిస్తాడన్న నమ్మకం నాకుంది" అన్నారు. దర్శకుడు అల్లం రాజు మాట్లాడుతూ.. " రిటీనా చిత్ర ప్రారంభోత్సవానికి హాజరైన సినీ ప్రముఖులందరికీ కృతజ్ఞతలు. హార్డ్ వర్క్ చేస్తేనే సక్సెస్ వస్తుంది. అలాంటి సక్సెస్ రావాలంటే సినిమా అన్ని వర్గాల వారికి నచ్చేలా ఉండాలి. మా పార్వతి సినిమాస్ ప్రొడక్షన్ నెం.1గా ప్రేక్షకుల ముందుకొచ్చే ఈ నూతన చిత్రం 'రెటీనా' అందరూ మెచ్చేలానే ఉంటుంది. ప్రతీ ఒక్కరికీ సంతృప్తిని కలిగించేలా ఈ సినిమాను తెరకెక్కిస్తాం. 'రెటీనా' అనేది ప్రతీ ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యం. ప్రేక్షకులకు రియల్ అనుభూతి ఇవ్వాలని సినిమాని అందంగా రూపొందిస్తాం. టెక్నికల్ బ్రిలియన్స్ తో పాటు భావోద్వేగాలు, సహజమైన పరిస్థితులు అన్నీ ఈ సినిమాలో మిళితమై ఉంటాయి. ప్రేక్షకులకు గొప్ప అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో సినిమాను రూపొందిస్తాం" అని అన్నారు. 'కమిటీ కుర్రోళ్ళు'ఫేమ్ యశ్వంత్ పెండ్యాల మాట్లాడుతూ.. యువతరం అందరికీ నచ్చే కథతో ఈ చిత్రం రూపొందుతోంది. ప్రతీ యువకుడు తనని తానూ ఈ చిత్రంలో చూసుకుంటాడు . అన్ని వర్గాల వారు కనెక్టయ్యే కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది అన్నారు. యోగికత్రి, సతీష్, పూజితా, విజయలక్ష్మి, కె.వి.ఎల్. నరసింహారావు(హై కోర్ట్ అడ్వకేట్ ) తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఎగ్జిక్యూటీవ్ ప్రొడ్యూసర్ : పి. కె. రవికుమార్, డైరక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ : రవి.కె.రెడ్డి, మ్యూజిక్ డైరెక్టర్: రాకేష్, ప్రొడక్షన్ డిజైనర్ : ఏ.వాసు, పి.ఆర్.ఓ : బాబు నాయక్.



# ఈసారి పూర్తిగా కొత్తగా కనిపిస్తా



పాన్-ఇండియా స్థాయిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మరోసారి ఛాలెంజింగ్ పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. యాక్షన్, రొమాన్స్, ఎమోషన్‌ల మేళవింపుగా తెరకెక్కుతున్న డెకాయిట్ సినిమాలో ఆమె పోషించిన సరస్వతి రోల్ తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిపోతుందని ఆమె చాలా ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రిస్కీ యాక్షన్ స్టంట్స్ చేయడం ఈ సినిమాకు హైలైట్‌గా మారనుందని ఆమె చెప్పడం ఆసక్తిని పెంచుతోంది. అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్, పాటలు సినిమాపై భారీ అంచనాలను సృష్టించగా, ఏప్రిల్ 10న డెకాయిట్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఛాలెంజింగ్ క్యారెక్టర్లు చేయడం ఇష్టం ప్రమోషన్స్ లో భాగంగా మీడియా ముందుకొచ్చిన మృణాల్ పలు విశేషాలను షేర్ చేసుకున్నారు. డెకాయిట్‌లో చేసిన సరస్వతి పాత్ర చాలా కాంప్లెక్స్ అని, కానీ మేకర్స్ దాన్ని యాక్టర్‌కు సులభంగా అర్థమయ్యేలా రూపొందించారని, ఛాలెంజింగ్ పాత్రలు చేయడమంటే తనకెప్పుడూ ఇష్టమేనని, ఈ క్యారెక్టర్ తనకు మంచి సంతృప్తినిచ్చినట్టు ఆమె తెలిపారు. రిస్కీ స్టంట్స్ చేశా ఈ సినిమాలో కొన్ని రిస్కీ కొన్ని రిస్కీ స్టంట్స్ చేశానని, ఛేజింగ్ సీన్స్, డ్రైవింగ్ సీన్స్ ను చాలా ఎంజాయ్ చేశానని, ముఖ్యంగా హ్యాండ్ బ్రేక్ లేని అంబులెన్స్ ను డ్రైవ్ చేసే సీక్వెన్స్ చాలా థ్రిల్లింగ్‌గా అనిపించిందని చెప్పారు. ఈ సందర్భంగా తెలుగు ప్రేక్షకులతో తన అనుబంధాన్ని కూడా మృణాల్ గుర్తు చేసుకున్నారు. సీతారామం, హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ సినిమాలతో తనను తెలుగు అమ్మాయిలా అంగీకరించారని, ఆడియన్స్ ప్రేమాభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేనని, సరస్వతి పాత్ర కూడా అందరికీ తప్పక నచ్చుతుందని నమ్ముతున్నట్టు ఆమె చెప్పారు. శేష్ కెరీర్లో బెస్ట్ ఫిల్మ్ హీరో శేష్ స్వయంకృషితో ఎదిగిన స్టార్ అని, సినిమాపై ఆయనకు ఉన్న ప్యాషన్ అద్భుతమని, ఈ సినిమా ఆయన కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్స్‌లో ఒకటిగా నిలుస్తుందని మృణాల్ ప్రశంసించారు. అలాగే ప్రకాష్ రాజ్, అనురాగ్ కశ్యప్‌లతో కలిసి పనిచేయడం మంచి అనుభవంగా అభివర్ణించారు. అనురాగ్ తో కలిసి తెలుగు డైలాగ్స్ నేర్చుకోవడం డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్ అని మృణాల్ చెప్పారు. ఇప్పటికే పలు పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో నటించిన మృణాల్ డెకాయిట్ కోసం ఒకేసారి రెండు భాషల్లో నటించడం ఛాలెంజింగ్ గా ఉందని, దాన్నుంచి చాలా నేర్చుకున్నట్టు ఆమె చెప్పారు. డైరెక్టర్ షానియల్ డియో అద్భుతమైన డైరెక్టర్ అని, ఈ సినిమా విజువల్స్ హాలీవుడ్ రేంజ్ లో ఉంటాయని, డైరెక్టర్, కెమెరామెన్, ఎడిటర్ టీమ్ వర్క్ అంతా అద్భుతంగా ఉందని చెప్పిన మృణాల్, ఈ సినిమా ఒక డిఫరెంట్ లవ్ స్టోరీ అని చెప్పారు. నిర్మాత సుప్రియ చాలా గొప్ప నిర్మాత అని, నటీనటుల ఆరోగ్యం గురించి ఆమె ఎంతో కేర్ తీసుకుంటారని, తనకు జ్వరం రావడంతో షూటింగ్ ను రెండ్రోజుల పాటూ హోల్డ్ చేశారని గుర్తు చేసుకున్నారు.

# అనౌన్స్‌మెంట్లు మాత్రం పేలిపోతున్నాయి

పెళ్ళిసందడి, అర్జున్ రెడ్డి, ట్యాక్సీవాలా, గీత గోవిందం చిత్రాలతో చాలా తక్కువ సమయంలో పెద్ద స్టార్‌గా ఎదిగిపోయాడు విజయ్ దేవరకొండ. తెలుగు చిత్రాలతోనే అతను ఇతర భాషల్లో కూడా ఫాలోయింగ్ సంపాదించాడు. ఆ ఫాలోయింగ్‌ను ఇంకా పెంచుకుందామని తర్వాత పాన్ ఇండియా సినిమాలు చేస్తే అవి దారుణంగా బోల్తా కొట్టాయి. ముఖ్యంగా 'లైగర్' కొట్టిన దెబ్బ అలాంటిలాంటిది కాదు. దీంతో పాటు విజయ్ నటించిన వేరే చిత్రాలు కూడా తీవ్ర నిరాశకు గురి చేయడంతో తన కెరీర్ స్టక్ అయిపోయింది. కానీ విజయ్ మీద దర్శక నిర్మాతల నమ్మకమైతే సడలలేదు. ఇప్పటికీ అతణ్ని హీరోగా పెట్టి భారీ బడ్జెట్లలో, విభిన్న కథాంశాలతో సినిమాలు తీయడానికి ఫిలిం మేకర్స్ ముందుకు వస్తూనే ఉన్నారు. విజయ్ సినిమా అనౌన్స్‌మెంట్ వచ్చిందంటే చాలు సోషల్ మీడియా ఆ రోజు షేక్ షేక్ అయిపోతోంది. కాంబినేషన్లు, కథాంశాలు చాలా ఎగ్జైటింగ్‌గా అనిపిస్తున్నాయి. ఆ ఇద్దరి భామల నయా స్ట్రాటజీ! రౌడీ జనార్దన, రణబాలి సినిమాల అనౌన్స్‌మెంట్లు, వాటి ప్రోమోలు ఎంత ఆసక్తి రేకెత్తించాయో తెలిసిందే. తన కెరీర్‌ను ఈ రెండు చిత్రాలు గొప్ప మలుపు తిప్పుతాయనే అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు 'హాయ్ నాన్న' దర్శకుడు శౌర్యువ్‌తో విజయ్ సినిమాను అనౌన్స్ చేయగా.. అది కూడా చాలా ఎగ్జైటింగ్‌గా కనిపిస్తోంది. అరంగేట్రంలో ఒక క్లాస్ ఫ్యామిలీ స్టోరీని నరేట్ చేసిన శౌర్యువ్.. ఈసారి పీరియడ్ టచ్ ఉన్న భారీ ఈవెంట్ ఫిలిం చేయబోతున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి. 'హౌస్ ఆఫ్ డ్రాగన్' డీవోపీ అలెజాండ్రో మార్టినెజ్, 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' విజువల్ ఎఫెక్ట్స్ సూపర్ వైజర్ ఎరిక్ డస్ట్ లాంటి హాలీవుడ్ టెక్నీషియన్లను ఈ సినిమా కోసం తీసుకురావడమ కాదు.. ఫస్ట్ లుక్ పోస్టర్లో వాళ్లకు చోటు కూడా ఇచ్చారు.



చాశ్రీంశీ =ఝు౦ - చిరు కోసం 45 ఏళ్ల తర్వాత ఆ స్టార్...! పీరియడ్ లుక్‌లో కనిపిస్తున్న విజయ్ కుక్కల్ని పట్టుకుని నడుస్తుంటే.. వెనుక శౌర్యువ్ సహా ఈ సినిమా టెక్నీషియన్లు ఆయుధాలు పట్టుకుని ఫాలో అవుతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూసి శౌర్యువ్ అసలేం ప్లాన్ చేశాడ్రా బాబోయ్ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. "ఈ కోపమంతా ఒకప్పుడు ప్రేమ" అంటూ సినిమాకు పెట్టిన క్యాప్షన్ కూడా ఆసక్తి రేకెత్తిస్తోంది. మొత్తానికి మరోసారి విజయ్ సినిమా అనౌన్స్‌మెంట్‌తోనే హాట్ టాపిక్‌గా మారింది. ఐతే 'కింగ్డమ్' లాగా కాకుండా ఇప్పుడు విజయ్ చేస్తున్న చిత్రాలు హైప్‌కు తగ్గ కంటెంట్‌తో మెప్పించి విజయ్ కోరుకున్న విజయాలు అందిస్తాయేమో చూడాలి.

# ధృవ్ ఇన్నాళ్లూ వెయిట్ చేసింది అందుకేనా?



చియాన్ విక్రమ్ కొడుకు ధృవ్ విక్రమ్ టాలీవుడ్ ఎంట్రీపై ఆసక్తికరమైన చర్చ మొదలైంది. తమిళంలో ఇప్పటికే తనదైన గుర్తింపు తెచ్చుకుంటున్న ధృవ్, ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నాడనే వార్త ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను చేతిలోకి తీసుకోవడం దీనికి మరింత ప్రాధాన్యం తీసుకొచ్చింది. ద్విభాషా చిత్రంగా తెరకెక్కనున్న ఈ సినిమా ద్వారా ధృవ్ విక్రమ్ టాలీవుడ్‌లో అడుగుపెట్టడం ఒక కీలక పరిణామంగా భావిస్తున్నారు. టాలీవుడ్ లో ధృవ్ డెబ్యూ కేవలం మరో హీరో పరిచయం మాత్రమే కాదు, ఒక లెగసీ కొనసాగింపుగా కూడా చూడొచ్చు. విభిన్న పాత్రలతో దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించిన విక్రమ్ కొడుకుగా ధృవ్ పై మామూలుగానే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. విక్రమ్ వారసుడిగా ధృవ్ ఎలా నిలబడతాడో చూడాలని అతని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక మైత్రి మూవీ మేకర్స్ గతంలో కొత్త కాన్సెప్ట్స్, పాన్-ఇండియా ప్రాజెక్ట్స్‌తో మంచి ట్రాక్ రికార్డ్‌ను సంపాదించింది. ఇప్పుడు ధృవ్‌ను తెలుగు మార్కెట్‌లో లాంచ్ చేయడం వెనుక కూడా ఒక స్పష్టమైన వ్యూహం కనిపిస్తోంది. తెలుగు- తమిళ భాషల్లో ఒకేసారి సినిమా చేయడం ద్వారా రెండు మార్కెట్లను టార్గెట్ చేయడం ఈ బ్యానర్ ప్లానింగ్‌లో భాగమని చెప్పవచ్చు.క్వాలిటీకి ప్రధాన్యమిస్తున్న ధృవ్ ధృవ్ విక్రమ్ కెరీర్‌ను పరిశీలిస్తే, అతను వేగంగా సినిమాలు చేయడం కంటే, సెలెక్టివ్‌గా కథలను ఎంచుకుంటున్నాడనే విషయం స్పష్టంగా తెలుస్తోంది. క్వాలిటీకి ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి సినిమా తన కెరీర్‌కు మరింత విలువను తీసుకురావాలనే దృక్పథంతో ముందుకు సాగుతున్నాడు. ఈ కారణంతోనే గతంలో పలువురు తెలుగు దర్శకులు కథలు చెప్పినా, అవి ఫైనల్ కాలేకపోయినట్టు సమాచారం. ఇదిలా ఉంటే, గతంలో మిస్ అయిన తెలుగు ప్రాజెక్ట్స్ కూడా ఇప్పుడు చర్చకు వస్తున్నాయి. వివిధ దర్శకులతో చర్చలు జరిగినప్పటికీ, సరైన స్క్రిప్ట్ దొరకకపోవడం వల్లే అవి ఆగిపోయాయని ఇండస్ట్రీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అయితే ఇప్పుడు మైత్రి బ్యానర్‌తో ఫైనల్ అయిన ఈ ప్రాజెక్ట్, ధృవ్‌కు సరైన ప్లాట్‌ఫామ్‌గా మారే అవకాశముంది. విక్రమ్ కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ ఈ సినిమా ద్విభాషా రూపంలో తెరకెక్కనుండటం కూడా ప్రత్యేకత. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో పాన్ సౌత్ ట్రెండ్ బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో, ఒకేసారి రెండు మార్కెట్లను టార్గెట్ చేయడం నిర్మాతల వ్యూహంలో కీలకంగా మారింది. ఈ క్రమంలో ధృవ్ సినిమా కూడా అదే దారిలో నడవనుంది. ఇక కెరీర్ పరంగా ఇది ధృవ్ విక్రమ్‌కు ఒక టర్నింగ్ పాయింట్‌గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. టాలీవుడ్ మార్కెట్‌లో మంచి స్థానం సంపాదించగలిగితే, అతని భవిష్యత్ ప్రాజెక్ట్స్‌కు మరింత విలువ పెరుగుతుంది. ప్రత్యేకంగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందే అవకాశం కూడా ఉంది. తమిళ ప్రేక్షకులతో పాటు తెలుగు ప్రేక్షకులు కూడా ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి చూపిస్తున్నారు.

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com